


బండ్ల బాటలో.. అధికారుల మాస్టర్ ప్లాన్..

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

బుధవారం 6 ఆగస్టు 2025 పేజీలు 8

# పథకం పన్నారు..! రోడ్డు వేశారు..!

## అధికారుల "స్కెచ్" విజయవంతం..!

రాజు తలచకుంటే దెబ్బలకు కొదవలేదు..! ప్రభుత్వ అధికారులు తలచుకుంటే కబ్జాలకు అడ్డులేదు..! అవగాహనా రాహిత్యంతో "కమిషనర్-తహశీల్దార్" విధుల నిర్వహణ ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతోంది..? చట్టాలు అంటే బాధ్యత లేదు..! ప్రభుత్వ విధులంటే విలువలేదు..! అధికారికంగా, చట్టపరంగానే జారీచేసిన నోటీసులను సైతం, తహశీల్దార్ మతీన్ చిత్తు కాగితాల వలె భావిస్తున్నారు.. బహదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్డుకు నోటీసులు ఇచ్చిన తహశీల్దార్, ముడుపులు తీసుకున్నారు కాబోలు..? ఏడాది గడిచినా చర్యలు తీసుకోకపోవడంలో జాప్యం వహిస్తున్నారు..ఈ వ్యవహారంలో జిల్లా అధికారులను కూడా మేనేజ్ చేస్తున్నాడని ఆరోపణల వెల్లువెత్తుతున్నాయి..! తాజాగా బౌరంపేట్ సర్వే నెం.166/1, 166/3, ప్రభుత్వ భూమి విషయంలోనూ అదే ధోరణి..! "ఆపరేషన్ 166 ఏ 40" ఫీట్ల రోడ్డు కోసమే..! తహశీల్దార్ బదిలీని కలెక్టర్ నిలిపివేసినట్లు సమాచారం..? 2025 ఫిబ్రవరి 20న నోటీసులు ఇచ్చిన దుండిగల్ తహశీల్దార్ మతీన్..! అక్రమ సీసీరోడ్డు కోసం మున్సిపల్ కమిషనర్ లేఖకి, స్పందించి అదే 166 ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డుకు హద్దులు గుర్తించి, స్కెచ్‌ప్లాన్ ఇవ్వడం గమనార్హం..

-2లో

- హెచ్ఎండిఏ అనుమతుల్లేవు..! రెవెన్యూ ఎన్‌వోసి లేదు..!పైనోళ్ళకి సమాచారం లేదు..
- బౌరంపేట్ 166 ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డుపై..! హైడ్రాకు ఫిర్యాదు..!
- తప్పుడు అధికారులపై చర్యలకు కమిషనర్ రంగనాథ్‌కి వినతిపత్రం..
- సీఎంవో సిఫార్సుల మాటున.. నిర్మాణ సంస్థలతో కోట్ల రూపాయల డీల్..?

- బౌరంపేట్ సర్వే నెం.166/1, 166/3 ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డు..
- అంతకు ముందే(2025 ఫిబ్రవరి20న) ఈ సర్వే నెంబర్లపై తహశీల్దార్ నోటీసులు..
- నోటీసులిచ్చిన ప్రభుత్వ స్థలంలోనే అక్రమ సీసీరోడ్డు నిర్మాణానికి సర్వేతో, స్కెచ్‌ప్లాన్..
- పత్రికల కథనాలపై నిప్పుల మీద నీళ్ళు చల్లినట్లు కలెక్టర్ విచారణకి ఆదేశం..
- అందరూ భావించినట్లే సర్వే నెం.166/3ను తప్పించిన విచారణ అధికారి..
- చర్యల సంగతేమో కానీ..! ప్రభుత్వ భూమి కట్టబెట్టేందుకే యంత్రాంగం యత్నం..?
- మాజి సైనికుడికి కేటాయించిన 166 భూమికి గెజిట్ లేదు..!ఎన్‌వోసి లేదు..!

గాగిల్లాపూర్ 214 ప్రభుత్వ భూమిపై, మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు..! బౌరంపేట్ సర్వే నెం. 166 ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డు నిర్మాణంపై దృష్టి పెట్టక పోవడం గమనార్హం.. ఇక్కడ బీజేపీ నేత హాస్యాస్పద సమాధానం ఏమిటంటే..! తాము రైతులుగా 40 ఫీట్ల సీసీరోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఆ బీజేపీ నేతలే చెప్పడం విశేషం..! తమ భూములు "వెంచర్ నిర్వాహకులకు" 8 ఏళ్ళ క్రితం డెవలప్‌మెంట్‌కి ఇచ్చామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కుదరలేదని..! ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అవకాశం వచ్చిందని బీజేపీ నేత చెప్పడం మరీ విడ్డూరం..! పైగా రైతులు బాగు పడొద్దా అంటూ.. ఆ బీజేపీ నేతల సెంటిమెంట్ డైలాగులు విస్మయానికి గురిచేస్తోంది.. రైతుల ముసుగులో 10 ఫీట్ల బండ్లబాటను, ప్రభుత్వ స్థలం కలుపుకుని, 40 ఫీట్ల రహదారిగా మార్చడంలో, అధికారపార్టీ నేతతో చేతులు కలిపి, బీజేపి నేతల నిర్వాకాన్ని, ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గమనించాలని పలువురు కోరుతున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 5:

- బౌరంపేట్ సర్వే నెం.166/1, 166/3 ప్రభుత్వ భూమిలో 40 ఫీట్ల రోడ్డుపై హైడ్రాకు ఫిర్యాదు..
- నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో గెస్ట్‌హౌస్ నిర్మాణాలతో సర్వే నెం. 166 కబ్జా..!
- నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే 166లో బడా నిర్మాణ సంస్థలకు అక్రమ సీసీరోడ్డు..
- ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టే ప్రక్రియ మాత్రం కామన్..
- ప్రైవేటు వెంచర్‌ల అనుమతుల 8 ఏళ్ళ నిరీక్షణకు స్వస్తి పలికిన "సీఎంవో"..
- సీఎం సన్నిహితుడికి 166 ప్రభుత్వ భూమిని బహుమతిగా కట్టబెడుతున్న యంత్రాంగం..
- అధికారాన్ని చేజిక్కించుకొని నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్..! కబ్జాలకు తెర..


సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డు నిర్మాణం..

# రేషన్ కార్డుల పంపిణీ.. నిరంతర ప్రక్రియ..

## రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్ బాబు..



- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అత్వేలిలో రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న మంత్రి..
- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిల పాల్గొన్నారు..
- రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ సంకల్పం: మంత్రి..
- ఎవరూ అధైర్య పడవద్దు రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ..
- మీ-సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి శ్రీదర్ బాబు సూచించారు..
- పంపిణీ చేసిన రేషన్ కార్డుతో పాటు ఆరోగ్య శ్రీ కూడా అమలవుతుంది..

-3&4 లో

# 172 దేశాల పౌరులకు భారత ఈ-వీసా సౌకర్యం...

## లోక్‌సభకు తెలిపిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

- భారత్‌కు రాక సులభతరం.. 172 దేశాలకు విస్తరించిన ఈ-వీసా సౌకర్యం
- మొత్తం 13 వేర్వేరు విభాగాల్లో ఈ-వీసాలు జారీ
- 32 విమానాశ్రయాలు, 6 ఓడరేవుల ద్వారా దేశంలోకి ప్రవేశానికి అనుమతి
- ఏప్రిల్-జూన్ మధ్య టూరిస్ట్ వీసా ఫీజుపై ప్రత్యేక రాయితీ
- పర్యాటకం, వ్యాపారాన్ని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

-4 లో



# పథకం పన్నారు..! రోడ్డు వేశారు..!

## అధికారుల "స్కెచ్" విజయవంతం..!







అక్రమ రోడ్డు విస్తరణకి వృక్షాలు నేలమట్టం..

### ప్రైవేటు వెంచర్ "అప్రోచ్ రోడ్డు" కోసం అధికారుల ఆరాటం..!

అక్రమ రోడ్డు నిర్మాణానికి కిందిస్థాయి నుండి పైస్థాయి వరకు, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల ఆరాటం అంతా ఇంతా కాదు..!
దుండిగల్ మున్సిపల్ కమిషనర్– తహాశీల్దార్ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమార్కులకి బాహాటంగానే సహకరిస్తున్నారు.. సర్వే నెంబర్ 156, 166/3, 166/1 మీదుగా..! ప్రైవేట్ సర్వే నెంబర్ 146, 147లోని రుద్ర కన్‌స్ట్రక్షన్, మరియు జేఎన్ఎస్ ప్రైవేటు వెంచర్‌కి, అప్రోచ్ రోడ్డు కోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుండటం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది.. సర్వే నెం. 166/1, 166/3 ప్రభుత్వ భూమికి, అటు రెవెన్యూ ఎన్‌వోసి లేదు..! ఇటు గెజిట్ లేదు..! హెచ్ఎండిఏ నోట్‌ఫైల్ లేకుండానే దుండిగల్ కమిషనర్, ఎమ్మార్వోకి లేఖ రాయడం..! తానా తందానా అంటూ, గతంలో స్వయంగా నోటీసులు జారీచేసిన అదే 166 ప్రభుత్వ భూమిని..! దుండిగల్ ఎమ్మార్వో సర్వే నిర్వహించి స్కెచ్‌ప్లాన్ ఇవ్వడం కొసమెరుపు.. దుండిగల్ తహాశీల్దార్ మతీన్ అధికారిక నోటీసులతో అక్రమార్కులకు సహకరించడం కొత్తేమి కాదు.. 227 సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు ప్రత్యేక ఉదాహరణ..

**సర్వే నెం 166 లావణి పట్టా రైతులు 139 మంది పేర్లు తక్షణమే రికార్డులో నమోదు చేసి వారికి పట్టాలి ఇవ్వలేని అధికార యంత్రాంగం. అక్రమంగా రోడ్లు వేయడానికి సహకరిస్తారు.. బరంపేట్ నుండి ప్రగతి నగర్‌కి, మల్లంపేట్ నుండి బాచుపల్లి వరకు ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నా రోడ్డు విస్తరణకు గాని, మరమ్మతులు చేపట్టలేని కమిషనర్ తహాశీల్దార్ ప్రైవేట్ వెంచర్ కోసం ఇష్టారాజ్యంగా రోడ్డు పనులపై చర్యలు తీసుకోవాలని సతీష్ డిమాండ్ చేశారు..**

**బౌరంపేట్**
**సర్వే నెం.166 లావణి పట్టా భూమిని సుమారు70 ఏళ్ళుగా వ్యవసాయం చేసిన రైతుల నుండి లాక్కున్న ప్రభుత్వం..! కాకులను కొట్టి గద్దలకు పెడుతున్న సామెతను తలపిస్తుంది.. అసైన్డ్ భూమి బాధితులకు న్యాయం చేయలేని "పబ్లిక్ సర్వెంట్‌లు" కోట్లకు అమ్ముడు పోయి, ప్రజల ఆస్తులను కబ్జా కోరులకు కట్టబెడుతున్నారు.. అసైన్డ్ భూముల యజమానులు అర్జీలు పెట్టుకున్నా పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం..! సీఎంవో సిఫార్సులు ఉన్నాయని, తిమ్మినిమ్మి చేసి కబ్జాదారులకు ధారాదత్తం చేయడానికి తీవ్ర కృషి చేస్తున్నారు.. ఆపరేషన్ 166లో భాగంగా 40 ఫీట్ల రోడ్డు విజయవంతం కోసం, అధికారి బదిలీని నిలిపివేసిన జిల్లా ఉన్నతాధికారి.. సీఎంవో సిఫార్సులు హైడ్రా వరకు వెళ్తాయా లేదా వేచి చూడాలి..**

-
**మొదటి పేజి తరువాయి**

దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ గ్రామ పరిధిలో ప్రైవేటు వెంచర్ కోసం అక్రమ సీసీరోడ్డు నిర్మాణంపై హైడ్రా కమిషనర్‌కి ఫిర్యాదు చేశారు.. రెవెన్యూ "ఎన్‌వోసి" లేదు..! హెచ్ఎండిఏ అనుమతులు లేకుండానే, 10 ఫీట్ల బండ్లబాటను, 40 ఫీట్ల అక్రమ రోడ్డు విస్తరణపై ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు.. బౌరంపేట్ సర్వే నెంబర్. 166/1, 166/3 ప్రభుత్వ భూమి మీదుగా, అక్రమ రోడ్డు వేయడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్.. ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా వెంచర్ కోసం రోడ్డు వేయిస్తున్న దుండిగల్ కమిషనర్– ఎమ్మార్వో, అండ్ ప్రైవేట్ వెంచర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్‌కి ఫిర్యాదు చేశారు.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట గ్రామంలో మాస్టర్ ప్లాన్‌లో 100 ఫీట్ల రోడ్డు ఉన్నప్పటికీ..! కానీ 40 ఫీట్ల రోడ్డు పనుల పేరిట అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు సతీష్ ఫిర్యాదులో పేర్కొన్నారు.. 100 ఫీట్ల మాస్టర్ ప్లాన్ ఓవైపు ఉంటే..! 40 ఫీట్ల రహదారి మరోవైపు వేస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు..

### క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..

చట్ట వ్యతిరేక విధానలు అవలంబించిన అధికారులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. సర్వే నెంబర్ 146, 147, 166/1లో రెవెన్యూ ఎన్‌వోసి లేకుండా లావణ్య పట్టా భూముల్లో వెంచర్ ఎలా సాధ్యం..? హెచ్ఎండిఏ అనుమతికి 40 ఫీట్ల రోడ్డు లేకపోవడంతో మున్సిపల్ కమిషనర్– తహాశీల్దార్‌తో ఒప్పందం కుదుర్చుకుని, చిన్న కాలిబాటను 40 ఫీట్ల రోడ్డుగా నిర్మాణానికి శ్రీకారం.. అనధికారికంగా వేయిస్తున్న మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది..! సర్వేచేసి ప్రభుత్వ భూములు రోడ్డు కోసం హద్దులు నాటిన ఎమ్మార్వోపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సతీష్ డిమాండ్ చేశారు..

### చట్టవిరుద్ధంగా కమిషనర్ టిడిఆర్ ప్రకటన..

దుండిగల్ తహాశీల్దార్ సర్వేచేసి స్కెచ్‌ప్లాన్‌తో 40 ఫీట్ల రోడ్డుకి హద్దులు నిర్ధారించారు.. హద్దుల ప్రక్రియ ముగియగానే, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది దగ్గరుండి రోడ్డు వేయడం కోసం పనులు చేయించడం విశేషం..అసలు రెవెన్యూ రికార్డుల్లోనే బాటగా లేని, 10 ఫీట్ల మట్టి రోడ్డును..! మాస్టర్ ప్లాన్ రోడ్డుగా చిత్రీకరించి, హెచ్ఎండిఏ రోడ్డు నిర్మాణం చేపడుతుందని నమ్మబలికిన మున్సిపల్ కమిషనర్..! స్థలం కోల్పోయిన వారికి టిడిఆర్ ఇస్తామని నోటీసులు జారీచేయడంలో కమిషనర్ చట్టవిరుద్ధంగా వ్యవహరించారు.. భూమి కోల్పోయిన అసైన్డ్ రైతులకు, కమిషనర్ ఏ విధంగా నోటీసు ఇస్తారు..?







### పథకం ప్రకారమే కమిషనర్ లేఖ..! తహాశీల్దార్ స్కెచ్‌ప్లాన్..?

కమిషనర్– తహాశీల్దార్ ఒప్పందంలో భాగంగా పథకం పన్నారు.. రోడ్డు వేయించారు.. ఈ ఇద్దరు అధికారుల తీరు జిల్లా వ్యాప్తంగా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.. జిల్లా ఉన్నతాధికారులకు కూడా ఇందులో భాగస్వామ్యం ఉన్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.. అందుకే ఓవైపు అధికారులను కాపాడుకోవాలి, మరోవైపు సీఎంవో సిఫార్సులకు న్యాయం చేయాలనే దిశగా విచారణ నివేదికను అక్రమార్కులకి అనుకూలంగా ఇవ్వబోతున్నట్టు విమర్శలు..


దుద్దిళ్ళ శ్రీదర్ బాబు.. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి..

# రేషన్ కార్డుల పంపిణీ... నిరంతర ప్రక్రియ

## రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్ బాబు..

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అత్వేలిలో రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న మంత్రి..
- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిల పాల్గొన్నారు..
- రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ సంకల్పం: మంత్రి..
- ఎవరూ అధైర్య పడవద్దు రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ..
- మీ-సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి శ్రీదర్ బాబు సూచించారు..
- పంపిణీ చేసిన రేషన్ కార్డుతో పాటు ఆరోగ్య శ్రీ కూడా అమలవుతుంది..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 5:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే ఈ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవరాలల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మండలంలోని అత్వెల్లి జిఎన్ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీకి, శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ శు భ సూచకమని మంత్రి కొనియాడారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన విజయవంతం అయిందని ఉన్నారు.. తదనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భధ్రత కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు.. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతరమని అన్నారు.. జిల్లాలో రేషన్ కార్డులు పొందుతున్న లబ్ధిదారులందరికీ మంత్రి శు భాకాంక్షలు తెలిపారు..

రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్క లబ్దిదారునికి సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను తెలిపారు. జిల్లాలో సుమారు 618 రేషన్ షాపుల ద్వారా దాదాపు 15 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నట్లు తెలిపారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు, మనం పండిచే బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేయడం అభినందనియమని, దాన్యం కొనుగోలుకు ఐకెపి సెంటర్‌లను మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్ధికంగా లబ్దిచేకూరుతుందని అన్నారు.. ప్రభుత్వం మహిళ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందని, వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్ధికంగా బలోపేటతం కావాలని కలెక్టర్ అన్నారు.. మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా లబ్దిదారులకు దాదాపు కోటి రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంధ్రాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్‌డిఓ ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస రెడ్డి, శామీర్ పేట్ తహాశీల్దార్ యాదగిరి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రేషన్ కార్డుల లబ్దిదారులు, తదితరలు పాల్గొన్నారు..

- మిగతా 4లో...


ప్రభుత్వ ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి..





# రేషన్ కార్డుల పంపిణీ.. నిరంతర ప్రక్రియ..





## మహిళలకు వడ్డీలేని రుణాలు.. రైతు భరోసా, రుణమాఫి..

ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం, మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని అన్నారు.. రైతులకు రైతు భరోసా, రుణమాఫీ చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద సబ్సిడీ గ్యాస్ సరఫరా..అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, సంక్షేమ, పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి..

## ఆరు గ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తాం..

రేషన్ డీలర్లు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇచ్చే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని మంత్రి సూచించారు.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, ఇందులో భాగంగా ఒక్కొక్కటిగా నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.. ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ హామీలను నెరవేర్చడానికి అర్హులైన అందరికీ పథకాలు అందజేస్తూ..!రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుపరుస్తూన్నామని మంత్రి స్పష్టం చేశారు..

## ఫ్రీ బస్సు ప్రయాణం.. ఉచిత విద్యుత్..

అర్హులైన 3.75 లక్షల మంది లబ్దిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని..! ఇందుకోసం ఇప్పటి వరకు దాదాపుగా రూ. 200 కోట్ల మేరకు ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు.. అదేవిధంగా మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నామని, తద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైన ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు.. ఉచిత బస్సువల్ల మహిళలకు డబ్బులు ఆదాఅవుతున్నాయని తెలిపారు.

## గత పాలకుల నిర్లక్ష్యం పదేళ్ళుగా రేషన్ కార్డుల్లేవు..

గొప్పవాళ్ళే సన్న బియ్యం తినేవారు, ప్రస్తుతం పేదలు కూడా సన్న బియ్యం తీనాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం రేషన్ కార్డులపై ఒక్కొక్కరికి సుమారు 6 కేజీల చొప్పన సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం, 10 సంవత్సరాలు రేషన్ కార్డులు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని, అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు రేషన్ కార్డులు రాని వారు నేరుగా మీ-సేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.. నిరుత్సహా పడవద్దని, రేషన్ కార్డులు పంపిణీ రాష్ట్రంలో నిరంతర ప్రక్రియగా ఆయన పేర్కొన్నరు. జిల్లాలో సుమారు 40,082 వేల కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని, పాత రేషన్ కార్డుల్లో కొత్తగా సభ్యులను చేర్చడం, పేర్లు తొలగించడం వంటి మార్పులతో దాదాపు 82 వేల రేషన్ కార్డులను, మొత్తం 1 లక్ష 22 వేల కార్డులు పంపిణీ చేశారు, త్వరలో మరో 60 వేల రేషన్ కార్డులను సిద్ధం చేసి, పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు.. సుమారు 2 లక్షల రేషన్ కార్డులను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని లబ్దిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు.. పంపిణీ చేసిన రేషన్ కార్డుతో పాటు ఆరోగ్య శ్రీ కార్డు కూడా అమలు అవుతుందని తెలిపారు..

## నాణ్యమైన విద్యను అందించే దిశగా అభివృద్ధి..

రాష్ట్రంలో విద్యను బలోపేతం చేసి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రతి జిల్లాకు రూ. 200 కోట్లు ఖర్చుచేసి "ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సీయల్ హాస్టల్స్"ను నిర్మిస్తున్నట్లు తెలిపారు..

హైదరాబాద్ మహానగరం అయినందున ఇతర రాష్ట్రాల నుండి అనేక ప్రజలు వచ్చి నివసిస్తున్నారని, అందరికి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జనాభాకు నీటి కొరత తలెత్తకుండా గోదావరి జలాలను హైదరాబాద్ తరలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు.. మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు..

# 172 దేశాల పౌరులకు భారత ఈ-వీసా సౌకర్యం... లోక్‌సభకు తెలిపిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత ఈ-వీసా సౌకర్యాన్ని ప్రస్తుతం 172 దేశాల పౌరులకు అందిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ-వీసా పొందిన విదేశీయులు దేశంలోని 32 అంతర్జాతీయ విమానాశ్రయాలు, 6 ప్రధాన ఓడరేవుల ద్వారా భారత్‌లోకి ప్రవేశించవచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కీలక వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మొత్తం 13 సబ్ కేటగిరీల్లో ఈ-వీసాలు జారీ చేస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. వీటిలో ఈ-టూరిస్ట్, ఈ-బిజినెస్, ఈ-మెడికల్, ఈ-మెడికల్ అటెండెంట్, ఈ-కాన్ఫరెన్స్, ఈ-ఆయుష్, ఈ-ఫిల్మ్, ఈ-స్టూడెంట్ వీసాలు వంటివి ఉన్నాయని పేర్కొన్నారు. పర్యాటకం, పెట్టుబడులు, ద్వైపాక్షిక సంబంధాలు, భద్రతాపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని వీసా నిబంధనలను సరళీకృతం చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన వివరించారు. విదేశీ పర్యాటకులను, పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అనేక చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే 2014 నవంబర్‌లో 43 దేశాలకు ఈ-వీసా సదుపాయాన్ని ప్రవేశపెట్టామని గుర్తుచేశారు. ఈ-వీసా దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని, విదేశీయులు ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పర్యాటకులను ప్రోత్సహించే ఉద్దేశంతో 2019లో 30 రోజుల డబుల్ ఎంట్రీ ఈ-టూరిస్ట్ వీసాను 25 డాలర్ల ఫీజుతో ప్రారంభించామని బండి సంజయ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలంలో (ఆఫ్-సీజన్) పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఈ ఫీజును 10 డాలర్లకు తగ్గించినట్లు ఆయన తెలిపారు. పర్యాటకం, వ్యాపారం, వైద్యం వంటి చట్టబద్ధమైన ప్రయోజనాల కోసం విదేశీయులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారత్‌కు వచ్చేందుకు ఈ-వీసా విధానం ఎంతగానో దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

## కాశీలో పడవల్లోకి పాడెలు.. మిద్దెలపై శవ దహనాలు ! గంగమ్మకు కోపమొస్తే ఇట్టుంటదా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** వరదల కారణంగా ఉత్తరప్రదేశ్?లో సంభవించిన జల ప్రళయం కాశీలో జరిగే దహన సంస్కారాలపై తీవ్ర ప్రభావం చూపింది. కాశీలోని మణికర్ణిక ఘాట్?లో రోజుకు పదుల సంఖ్యలో అంత్యక్రియలు జరుగుతుంటాయి. పాడె మీద శవాలు, చితి మంటలు, అఘోరీలతో కనిపించే మణికర్ణిక ఘాట్?లో అంతిమ సంస్కారాలకు ఈ వరదల కారణంగా తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాశీలో దహన సంస్కారాలు జరిగితే మోక్షం దక్కుతుందని భావించి చనిపోయిన వ్యక్తులను చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అక్కడికి తీసుకొచ్చి దహన సంస్కారాలు నిర్వహిస్తుంటారు. కట్టెలపై శవాలు కాలుతుండే మణికర్ణిక ఘాట్, హరిశ్చంద్ర ఘాట్?లో ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అంతిమ సంస్కారాలు నిర్వహించే ఘాట్స్?ను, వారణాసిలోని మెజారిటీ ప్రాంతాలను వరదల కారణంగా గంగా నది ముంచేసింది. దహన సంస్కారాలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో ఆరు ఘాట్స్ మోకాలి లోతు నీళ్లలో మునిగిపోయాయి. రెండు ఘాట్స్?లో మాత్రమే దహన సంస్కారాలకు అవకాశం ఉండటంతో ఆ ఘాట్స్?కు వచ్చే వీధుల్లో పడవల్లో శవాలు కనిపిస్తున్నాయి.
అంతిమ యాత్రలను ముగించుకుని పాడెతో సహా శవాలను పడవల్లోకి ఎక్కించేసి గంటల కొద్దీ నిరీక్షిస్తున్న దృశ్యాలు వారణాసి వీధుల్లో కనిపిస్తున్నాయి. రెండు ఘాట్స్?లో దహన సంస్కారాలకు నాలుగైదు గంటలకు పైగానే పడుతుండటంతో శవాలతో ఆ వరద నీళ్లలోనే వేచి చూస్తున్నారు. ఘాట్?లో కూడా కింద దహన సంస్కారాలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో అక్కడ ఉన్న సత్రాల పైన కట్టెలు పేర్చి దహన సంస్కారాలు నిర్వహిస్తున్న దృశ్యాలు కనిపించాయి. మరణించిన వారిని హరిశ్చంద్ర ఘాట్?లో దహనం చేస్తారు. అక్కడే హరిశ్చంద్రుడు కాటికాపరిగా వుండేవాడని నమ్మకం. హరిశ్చంద్రుడు ప్రతిష్టించిన శ్మశాన ఈశ్వరుడు అక్కడ కనిపిస్తాడు.

## వీసా నిబంధనలను గౌరవించండి.. భారతీయులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉన్నత చదువుల కోసమో, తాత్కాలిక ఉద్యోగం కోసమో అమెరికాలో ఉంటున్న భారతీయులకు ఢిల్లీలోని యూఎస్ ఎంబసీ హెచ్చరికలు జారీ చేసింది. 'మీ వీసా నిబంధనలను గౌరవించండి' అంటూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టింది. వీసా నిబంధనలను.. ముఖ్యంగా అమెరికాలో ఎంతకాలం ఉండవచ్చనే నిబంధనను కచ్చితంగా పాటించాలని సూచించింది. గడువు దాటినా అక్కడే ఉంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించింది. ఉన్నత విద్య కోసం వెళ్లిన విద్యార్థులు వీసా గడువు ముగిసిన తర్వాత మరే ఇతర అనుమతి పొందకుండా అక్కడే ఉండిపోవడం నేరమని వివరించింది. వీసా నిబంధనలను కఠినంగా అమలు చేస్తామని చెబుతూ.. గడువు దాటిన తర్వాత అక్కడే ఉండిపోయేవారిని గుర్తించి వెనక్కి పంపిస్తామని స్పష్టం చేసింది. ఇలాంటి వారి విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, వీసా రద్దుతో పాటు భవిష్యత్తులో తిరిగి అమెరికాలో అడుగుపెట్టకుండా నిషేధం విధిస్తోందని అమెరికన్ ఎంబసీ హెచ్చరించింది.

# సెవెన్ కాలనీల సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని కలిసిన జేపీసీ ప్రతినిధులు

**ఎల్బీనగర్ పెన్ పవర్ ఆగష్టు 5:**
మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సెవెన్ కాలనీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని క్యాంపు కార్యాలయం లో కలిసి కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ జేఏసీ పరిధిలో సెవెన్ హిల్స్ కాలనీ, స్వాతి గార్డెన్స్, ద్వారక నగర్, డి.పీ.నగర్, హిమపురి కాలనీ 1 %డ% 2, సౌత్ ఎండ్ పార్క్ ఉన్నాయి. గత మూడు నెలలుగా రెయిన్ నాలాలో కెమికల్, డ్రైనేజ్ నీరు నిరంతరం ప్రవహిస్తూ ఉండటంతో కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ విషయమై ఆందోళన వ్యక్తం చేసిన జేఏసీ సభ్యులు, కాలనీల్లో చర్మ సంబంధిత వ్యాధులు, శ్వాస సంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయని, ఇది ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిందని తెలిపారు. త్వరితగతిన డ్రైనేజీ సమస్య పరిష్కరించాలనీ, రాత్రిపూట కెమికల్ వ్యర్థాలు వదిలే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో సంబంధిత అధికారులచే సమస్య గ్రహించి పర్యటనలు నిర్వహించామని, కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరా లు ఏర్పాటు చేశామని తెలిపారు. మరొక్కసారి సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైతే నూతన భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ సమావేశం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కత్తుల రాంబాబు, కమలాకర్ రావు, బోగోజు మధు, ప్రవీణ్, అజయ్, జనార్దన్, కిషోర్, కృష్ణయ్య, శ్రీనివాస్, రమేష్, జయరాంరెడ్డి, సైదులు, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో మరో సంక్షోభం.. గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పనున్న 10 మంది మాజీ ఎమ్మెల్యేలు..!

- కాషాయకండువా కప్పుకొనే ఏర్పాట్లు!!
- మొన్న గువ్వల, అబ్రహం రాజీనామా
- జాయినింగ్స్ లో బీజేపీ వంతు స్టార్ట్
- ఈ నెల 9న నలుగురు కమలం పార్టీలోకి?
- చేరేవారిలో ఆపరేషన్ ఫాంహౌస్ ఎమ్మెల్యేలు?
- గులాబీ పార్టీని షేక్ చేస్తున్న కాళేశ్వరం, గొర్రెల స్కామ్, ఫార్ములా ఈ రేసింగ్
- దార్లు వెతుక్కుంటున్న మరికొందరు




**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో ఉక్కిరిబిక్కిరవుతున్న గులాబీ పార్టీకి మరో సంక్షోభం వచ్చి పడింది. ఆ పార్టీకి చెందిన పది మంది మాజీ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు రెడీ అవుతున్నారు. వీరిలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం బీఆర్ఎస్?కు రాజీనామా చేశారు. వీరు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నట్టు సంకేతాలు కూడా ఇచ్చారు. అయితే ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో చిక్కిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, రేగా కాంతారావు, పైలట్ రోహిత్ రెడ్డి కూడా పార్టీలో బీజేపీలో చేరబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. అదే విధంగా ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కీలక నేతలు బీజేపీ వైపు చూస్తున్నట్టు సమాచారం. ఈ నెల 9న నలుగురు మాజీ ఎమ్మెల్యేలు ఢిల్లీలో బీజేపీ కీలక నేతల బీఎల్ సంతోష్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకొనేందుకు రెడీ అయిపోయారని సమాచారం. వీరిలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ఉన్నట్టు తెలుస్తోంది. రెండో దఫాలో మరో ఆరుగురు బీజేపీలో చేరుతారని సమాచారం. అయితే బీజేపీతో ఇప్పటికే చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో పాల్గొన్న నేతలంతా బీఎల్ సంతోష్?తో మంతనాలు సాగించినట్టు టాక్. తమంతట తాము బీఎల్ సంతోష్ పేరు చెప్పలేదని, అంతా కేసీఆర్ చెప్పినట్టుగానే చేశామని వారు బీఎల్ సంతోష్?కు వివరణ ఇచ్చినట్టు సమాచారం. రెండో దఫా జాయినింగ్స్?లో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మరో మాజీ ఎమ్మెల్యేతో పాటు మరో ఇద్దరు కీలక నేతలు కారు దిగుతారని సమాచారం.

### కేటీఆర్ ఢిల్లీ టూర్?పై ఆసక్తి

ఈ తరుణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ వెళ్లడం హాట్ టాపిక్?గా మారింది. కేంద్ర ఎన్నికల సంఘం సమావేశానికి బయల్దేరి వెళ్లినట్టు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. కానీ ఇటీవలే ఏపీకి చెందిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ బీజేపీలో బీఆర్ఎస్?ను విలీనం చేస్తారంటూ చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ ఖండించలేదు. నిన్న ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు పార్టీని వీడారు. వాళ్లు బీజేపీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారనే టాక్ విస్తృతంగా వచ్చేసింది. ఈ తరుణంలో ఢిల్లీ వెళ్లిన కేటీఆర్ ఎవరిని కలువబోతున్నారనేది హాట్ టాపిక్?గా మారింది.

## బంజారాహిల్స్ లో కుంగిన రోడ్డు.. కూరుకుపోయిన ట్యాంకర్..





**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో నిన్న కురిసిన భారీ వర్షానికి బంజారాహిల్స్ లో ఓ రోడ్డు అకస్మాత్తుగా కుంగిపోయింది. అదే సమయంలో అటుగా వచ్చిన ఓ ట్యాంకర్ నేలలో కూరుకుపోయింది. దీంతో ట్యాంకర్ డ్రైవర్ తో పాటు క్లీనర్ గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. రహదారి కుంగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో నెలలో కూరుకుపోయిన ట్యాంకర్ ను తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో గాయపడ్డ డ్రైవర్, క్లీనర్ లను స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

## అదేం లేదు, అదంతా అబద్ధం : కేంద్రం ఫ్రీ టోల్ పాస్ స్కింపై తెలంగాణ క్లారిటీ..




**హైదరాబాద్ పెన్ పవర్:**జాతీయ రహదారులు & ఎక్స్‌ప్రెస్‌వేల కోసం కేంద్రం త్వరలో ప్రారంభించనున్న ఫ్రీ టోల్ పాస్ స్కింకి తెలంగాణ ప్రైవేట్ వాహనదారులు అర్హులు కాదు అంటూ ఓ వార్త హల్చల్ చేస్తుంది. అయితే దీనికి సంబంధించి తెలంగాణ ఫాక్ట్ చెక్ Xలో ఓ ట్వీట్ చేసింది. అందులో దీనికి సంబంధించి వివరణ ఇచ్చింది. తెలంగాణలో రిజిస్టరైన వాహనాల డేటాను ఇప్పటికే సెంట్రల్ వాహన్ డేటాబేస్‌కు పంపామని, తెలంగాణలో రిజిస్టరైన వాహనాల సమాచారం మా వద్ద ఉందని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) కూడా స్పష్టం చేసిందని చెప్పింది. తెలంగాణలో రిజిస్టరైన వాహనాల సమాచారం మాకు అందుబాటులో ఉందని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) కూడా తెలపగ, ఫాస్ట్‌ట్యాగ్ అన్యువల్ టోల్ పాస్ తెలంగాణలోని అన్ని ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్‌లకు కూడా వర్తిస్తుంది. ప్రస్తుతం మీడియాలో వచ్చిన కథనాలు అవాస్తవం. తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ కార్ల యజమానులు అన్యువల్ టోల్ పాస్ స్కీమ్ పొందలేరు అనేది పూర్తిగా తప్పు సమాచారం అని చెప్పింది.

# సుజ్లాన్ స్టాక్ రూ.82కి చేరుతుంది.. బ్రోకరేజ్ సంస్థల ధీమా..!








**హైదరాబాద్ పెన్ పవర్:**మల్టీబ్యాగర్ స్టాక్ అనగానే చాలా మంది చిన్న పెట్టుబడిదారులకు గుర్తొచ్చే స్టాక్ సుజ్లాన్ ఎనర్జీ. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీకి పెరుగుతున్న డిమాండ్ కారణంగా విండ్ సోలార్ స్టాక్స్ పెరుగుతున్న సంగతి తెలిసిందే. నేడు ఇంట్రాడే ట్రేడింగ్ సమయంలో స్వల్పంగా పెరిగిన సుజ్లాన్ స్టాక్ ధర దాదాపు రూ. 65 వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం కంపెనీ షేర్లపై కొన్ని బ్రోకరేజ్ సంస్థలు సానుకూలతను వ్యక్తం చేస్తున్నాయి. ముందుగా గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ యూబీఎస్ స్టాక్ 20 శాతం పెరగవచ్చని అంచనాలను పంచుకుంటూ బై రేటింగ్ అందించింది. దీంతో స్టాక్ టార్గెట్ ధరను రూ. 78గా ఫిక్స్ చేసింది. ఇదే క్రమంలో మరో సంస్థ మోర్గన్ స్టాన్లీ కూడా కంపెనీ షేర్లపై సానుకూలతను వ్యక్తం చేస్తూ ఓవర్ వెయిట్ రేటింగ్ ఇచ్చింది. దీంతో టార్గె ధరను రూ. 77గా ప్రకటించింది. ఇక చివరిగా మోతీలాల్ ఓస్వాల్ సుజ్లాన్ షేర్ల టార్గెట్ ధరను రూ. 82 వద్ద ఫిక్స్ చేసింది. విండ్ ఎనర్జీ స్థానికీకరణ గురించి న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ మంత్రిత్వ శాఖ కొత్త మార్గదర్శకాలను తీసుకురావటంపై బ్రోకరేజ్ సంస్థలు బులిష్ గా ఉన్నాయి. అలాగే రానున్న రెండు ఆర్థిక సంవత్సరాల్లో కంపెనీ ఆదాయం కూడా 40 శాతం పెరగవచ్చని అవి అంచనా వేశాయి. అలాగే ప్రస్తుతం మార్కెట్లో మరిన్ని కొత్త ఆర్డర్లు వచ్చే అవకాశం ఉండటంపై కూడా బ్రోకరేజ్ సంస్థలు సానుకూలతను వ్యక్తం చేస్తున్నాయి.


# ఏపీ టీడీపీ ఎంపీ కొడుకునని చెప్పి.. జేఎన్టీయూ ఉమెన్స్ హాస్టల్‌లో పెద్ద కథే నడిపాడు!





**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ టీడీపీ ఎంపీ కొడుకునంటూ పరిచయం చేసుకొని మోసాలకు పాల్పడుతున్న విక్రాంత్ రెడ్డి అనే వ్యక్తిని కేపీహెచ్?బీ పోలీసులు అరెస్ట్ చేశారు. జేఎన్టీయూలోని సితార ఉమెన్స్ హాస్టల్?లో తన జూనియర్స్?ను జాయిన్ చేస్తానని హాస్టల్ నిర్వాహకురాలిని విక్రాంత్ రెడ్డి పరిచయం చేసుకున్నాడు. నాలుగు సార్లు సితార హాస్టల్?కు వెళ్లిన విక్రాంత్, పలు మార్లు ఫుడ్ కూడా టేస్ట్ చేశాడు. తనకు జువెలరీ షోరూం ఉందని, మీరు ధరించిన బంగారు చైన్ ఇస్తే మరింత అందంగా డిజైన్ చేసిస్తానని సితార హాస్టల్ నిర్వాహకురాలిని విక్రాంత్ నమ్మించాడు. విక్రాంత్ మాటలు నమ్మిన సదరు మహిళ తన మెడలో ఉన్న 4 తులాల గోల్డ్ చైన్ అతనికి ఇచ్చింది. మంచి మోడల్ డిజైన్ కావాలంటే మరింత గోల్డ్ అదనంగా జోడించాలని, దానికి లక్ష వరకు అవుతుందని సదరు మహిళకు విక్రాంత్ చెప్పాడు. అతని మాటలు నమ్మిన హాస్టల్ నిర్వాహకురాలు తన డబ్బులు ఫోన్ పే ద్వారా 55 వేలు, నెట్ క్యాష్ 45 వేలు ఇచ్చింది. గోల్డ్ చైన్ కోసం తిరిగి విక్రాంత్?కు ఫోన్ చేయగా ఎంతకూ కాల్ కలవకపోవడంతో అనుమానంతో కేపీహెచ్?బీ పోలీసు స్టేషన్?లో ఆమె ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేయగా.. విక్రాంత్ రెడ్డి అపోలో హాస్పిటల్?లో న్యూరో సర్జన్?గా విధులు నిర్వహిస్తున్నట్లు తేలింది. ఇతనిపై గతంలో ఏపీ, తెలంగాణలో 9 కేసులు నమోదైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. విశ్వసనీయ సమాచారం మేరకు విక్రాంత్ రెడ్డిని పోలీసులు జేఎన్టీయూలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్?కు తరలించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మరోసారి సిట్ నోటీస్





**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ పాలిటిక్స్?లో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్?కు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) మరోసారి నోటీసులు జారీ చేసింది. 2025, ఆగస్ట్ 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాలని సిట్ కోరింది. ఈ మేరకు విచారణకు హాజరు అవుతానని సిట్?కు బండి సంజయ్ రిప్లై ఇచ్చినట్లు తెలిసింది. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ చేశారని పలుమార్లు బండి సంజయ్ ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై అప్పట్లో ఆయన పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు పెంచిన సిట్ ఇప్పటికే పలువురు రాజకీయ నాయకుల స్టేట్మెంట్లను రికార్డ్ చేసింది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఫహీం ఖురేషి తదితర నేతల వాంగ్మూలాలను సిట్ నమోదు చేసింది. ఇందులో భాగంగా గతంలోనే బండి సంజయ్?కు కూడా సిట్ నోటీసులు జారీ చేసింది. ముందస్తు షెడ్యూల్ వల్ల బండి సంజయ్ కు సిట్ విచారణకు హాజరు కాలేదు. దీంతో ఆగస్ట్ 8వ తేదీన విచారణకు హాజరు కావాలని తాజాగా సిట్ మరోసారి నోటీస్ జారీ చేసింది.

# పారాసెటమాల్ మాత్రలపై భారత్ లో నిషేధం ఉందా?... కేంద్రం ఏం చెబుతోందంటే!

- పారాసెటమాల్‌పై నిషేధం విధించలేదని స్పష్టం చేసిన కేంద్రం
- సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను నమ్మవద్దని సూచన
- పార్లమెంటు వేదికగా అధికారికంగా ప్రకటించిన కేంద్ర సహాయ మంత్రి
- పారాసెటమాల్ ఉన్న కొన్ని ఔషధాల మిశ్రమాలపై మాత్రమే నిషేధం
- జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఉచితంగా మందుల పంపిణీ
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చర్యలు




హైదరాబాద్ పెన్ పవర్:జ్వరం వచ్చినప్పుడు అత్యంత సాధారణంగా వినియోగించే పారాసెటమాల్ ఔషధంపై దేశంలో ఎలాంటి నిషేధం విధించలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ డ్రగ్‌ను కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ నిషేధించిందంటూ వస్తున్న పుకార్లలో ఏమాత్రం వాస్తవం లేదని తేల్చిచెప్పింది. మంగళవారం నాడు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ ఈ విషయంపై అధికారికంగా వివరణ ఇచ్చారు. పారాసెటమాల్‌ను నిషేధించినట్లు తమ దృష్టికి ఎలాంటి సమాచారం రాలేదని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపిందని అనుప్రియ పటేల్ అన్నారు. అయితే, పారాసెటమాల్‌ను ఇతర మందులతో కలిపి తయారుచేసే కొన్ని రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్లను మాత్రం గతంలో నిషేధించినట్లు ఆమె గుర్తుచేశారు. కేవలం పారాసెటమాల్‌పై మాత్రం ఎటువంటి ఆంక్షలు లేవని స్పష్టం చేశారు.

**ఉచితంగా అత్యవసర మందులు**

ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ కింద ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం గురించి మంత్రి వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా అత్యవసర మందులను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం అమలు కోసం రాష్ట్రాలకు కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తోందని అనుప్రియ పటేల్ పేర్కొన్నారు. మందుల కొనుగోలు, నాణ్యత హామీ, సరఫరా వ్యవస్థల నిర్వహణ, గిడ్డంగుల ఏర్పాటు వంటి వాటికి ఈ నిధులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. మందుల లభ్యతను పర్యవేక్షించేందుకు డ్రగ్స్ అండ్ వ్యాక్సిన్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే ప్రత్యేక ఐటీ ప్లాట్‌ఫామ్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచాల్సిన అత్యవసర ఔషధాల జాబితాను కూడా ఆరోగ్య మంత్రిత్వ శాఖ సిఫార్సు చేసిందని ఆమె అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు మందుల సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు మెడికల్ స్టోర్స్ ఆర్గనైజేషన్ 697 రకాల ఔషధాలకు రేట్ కాంట్రాక్టులను కలిగి ఉందని ఆమె తన సమాధానంలో పేర్కొన్నారు.

# చాయ్ తాగుతుంటే వచ్చి చంపేశారు: జగద్గిరిగుట్ట ఎల్లమ్మబండలో ఘటన




హైదరాబాద్ పెన్ పవర్: చాయ్ తాగుంటే వచ్చి ఓ యువకుడిని పట్టపగలే దుండగులు దారుణంగా హత్య చేశారు. ఈ భయంకర ఘటన హైదరాబాద్ శివారులోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి ఎల్లమ్మబండలో మంగళవారం (ఆగస్ట్ 5) మధ్యాహ్న సమయంలో జరిగింది. యువకుడు ఓ హోటల్?లో చాయ్ తాగుతుండగా ఆటోలో వచ్చిన దుండగులు కత్తులతో విచక్షణరహితంగా దాడి చేశారు.

తలపై కత్తులతో పొడిచారు. దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. దుండగులు మారణాయుధాలతో విచక్షణరహితంగా దాడి చేయడంతో భయాందోళనకు గురైన స్థానికులు ఆపేందుకు కూడా ప్రయత్నించలేదు. హత్య అనంతరం దుండగులు మళ్లీ ఆటోలో పారిపోయారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్ట్?మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాత కక్షల వల్లే ఈ హత్య జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. నడి రోడ్డుపై యువకుడిని దారుణంగా కత్తులతో పొడిచి హత్య చేయడంతో ఎల్లమ్మబండలో భయంకర వాతావరణం నెలకొంది.

## ఇమ్రాన్ ఖాన్ విడుదల కోసం పాక్‌లో ఆందోళనలు.. వందలాది మంది అరెస్ట్

- ఇమ్రాన్ ఖాన్ విడుదల కోసం పాక్‌లో ఉద్రిక్తత.. 500 మందికి పైగా అరెస్ట్!
- పంజాబ్ ప్రావిన్స్‌లోనే అత్యధికంగా అరెస్టులు
- ఇమ్రాన్ ఖాన్ జైలు జీవితం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిరసనలు




హైదరాబాద్ పెన్ పవర్:పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్‌ను జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ కార్యకర్తలు, నేతలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. ఇమ్రాన్ ఖాన్ 2023 నుంచి వివిధ కేసుల్లో అడియాలా జైల్లో ఉన్నారు.. ఇమ్రాన్ ఖాన్‌ను అక్రమంగా అరెస్టు చేశారని, వెంటనే విడిపించాలంటూ పీటీఐ కార్యకర్తలు ఆందోళనలకు దిగారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఆందోళనల సందర్భంగా 500 మందికి పైగా పీటీఐ నేతలు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారని పార్టీ వర్గాలు ఆరోపించాయి. ముఖ్యంగా పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధిక అరెస్టులు జరిగినట్లు తెలిపాయి.ఇమ్రాన్ ఖాన్ జైల్లో రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నిరసనలు చేపట్టినట్లు పీటీఐ నేతలు పేర్కొన్నారు. ఆయన ప్రాథమిక హక్కులను ప్రభుత్వం హరించిందని, న్యాయ బృందం లేదా కుటుంబ సభ్యులు ఆయన్ను కలిసేందుకు కూడా అనుమతించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరసనలను అడ్డుకునేందుకు హైవేలను మూసివేయడం, పీటీఐ జెండాలతో ఉన్న వాహనాలను అడ్డుకోవడం వంటి చర్యలు చేపట్టినట్లు పార్టీ అంతర్జాతీయ వ్యవహారాల ప్రతినిధి బుఖారీ విమర్శించారు. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం, మానవ హక్కులు కాలరాస్తున్నారని, ప్రజలపై నిరంకుశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరి సిగ్గుచేటని ఆయన ఆరోపించారు.

## ప్రయాగ్ రాజ్ లో జల ప్రళయం : ప్రమాదంలో 5 లక్షల మంది..

హైదరాబాద్ పెన్ పవర్:ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని కుండపోత వర్షాలు బీభత్సం చేస్తున్నాయి.. ఆకాశానికి చిల్లు పడినట్లు జోరు వానలు పడటంతో.. యూపీలోని 12 జిల్లాల్లో జల విధ్వంసం జరిగింది. వీధులు అన్నీ జలమయం అయ్యాయి. ఇళ్లల్లోని నీళ్లు వచ్చాయి. వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో.. 12 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించింది యోగి సర్కార్. వరదల కారణంగా గంగా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ క్రమంలోనే ప్రయాగ్ రాజ్ మునిగింది. ప్రయాగ్ రాజ్ చుట్టూ నీళ్లు చేరాయి. అక్కడి జనం పడవల్లో ప్రయాణిస్తున్నారు. ఇళ్లు అన్నీ మునిగిపోవటంతో.. ప్రయాగ్ రాజ్ చుట్టూ ఉన్న 5 లక్షల మంది జనం ప్రమాదంలో పడ్డారు. విషయం తెలిసిన వెంటనే యూపీ మంత్రుల బృందం అత్యవసర ఏర్పాట్లు చేసింది. వందల సంఖ్యలో పడవలను ప్రయాగ్ రాజ్ పంపించింది. జల దిగ్బంధంలో చిక్కుకున్న జనాన్ని పడవల్లో సురక్షిత ప్రాంతాలకు.. ప్రత్యేక శిబిరాలకు తరలిస్తున్నారు అధికారులు.

# ఉత్తర కాశీలో జలప్రళయం... కొట్టుకుపోయిన గ్రామం...

- ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో కుండపోత వర్షం
- ఆకస్మిక వరదలకు పూర్తిగా కొట్టుకుపోయిన ఓ గ్రామం
- పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం
- ధారాలీ మార్కెట్ ప్రాంతంలో భారీ ఆస్తి నష్టం
- సైన్యం, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు
- ముందుగానే అత్యంత భారీ వర్షాల హెచ్చరిక జారీ చేసిన ఐఎండీ




**హైదరాబాద్ పెన్ పవర్:**దేవభూమి ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఉత్తరకాశీ జిల్లాలో మంగళవారం సంభవించిన కుండపోత వర్షం (క్లౌడ్ బరస్ట్) పెను విషాదాన్ని మిగిల్చింది. హర్సిల్ సమీపంలోని ధారాలీ ప్రాంతంలో ఆకస్మిక వరద పోటెత్తడంతో ఒక గ్రామం పూర్తిగా కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం అందడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

ధారాలీ వద్ద ఉన్న ఖీర్ గధ్ వాగులో నీటిమట్టం ఒక్కసారిగా ప్రమాదకర స్థాయిలో పెరగడంతో వరద నీరు సమీపంలోని మార్కెట్ ప్రాంతాన్ని ముంచెత్తింది. దీనివల్ల తీవ్ర ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీస్, అగ్నిమాపక శాఖ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్), భారత సైన్యం రంగంలోకి దిగాయి. విపత్తు సహాయక బృందాలు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ధారాలీ ప్రాంతంలో కుండపోత వర్షం వల్ల జరిగిన నష్టం గురించి తెలిసి చాలా బాధపడ్డాను. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి" అని ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు. సీనియర్ అధికారులతో తాను నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని చెప్పారు. "అందరూ క్షేమంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

అధికారులు నదీ తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. నదులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, పిల్లలు, పశువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

కాగా, ఆగస్టు 4 నుంచి ఉత్తరకాశీ, పౌరీ గఢ్వాల్, టెహ్రీ, చమోలీ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఒకరోజు ముందే హెచ్చరికలు జారీ చేసింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో డెహ్రాడూన్ జిల్లా యంత్రాంగం పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించింది. ముఖ్యమంత్రి ధామి కూడా అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించి సంసిద్ధతను సమీక్షించారు. అయినప్పటికీ ఈ స్థాయిలో నష్టం జరగడం విచారకరం.

## పదేళ్లు స్థానికంగానే ఉన్న విద్యార్థి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత కోల్పోవడమేంటి?

- తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశ్న
- స్థానికతకు నిర్వచనం, పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలన్న హైకోర్టు
- హైకోర్టు తీర్పుపై విద్యార్థుల అప్పీల్ ను స్వీకరించిన సుప్రీంకోర్టు




**హైదరాబాద్ పెన్ పవర్:**పదేళ్ల పాటు స్థానికంగా చదువుకున్న విద్యార్థి ఉన్నత విద్య కోసం రెండేళ్లు పొరుగు రాష్ట్రానికి వెళితే స్థానికత ఎలా కోల్పోతారంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల్లో రెండేళ్ల పాటు చదువుకుంటే తప్పేమిటని నిలదీశారు. ఈ మేరకు తెలంగాణ స్థానికతపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు.

ఈ పిటిషన్లపై విచారించిన హైకోర్టు.. స్థానికతను నిర్వచించి, పరిధిని, పరిమితులను వెల్లడిస్తూ మార్గదర్శకాలు జారీ చేయాలని తీర్పు చెప్పింది. అయితే, ఈ తీర్పుపై విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఈ పిటిషన్లపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు.

# ఏటీఎంలకు రూ.500 నోట్లు ఆపేయాలన్న ప్రతిపాదనేదీ లేదు: కేంద్రం




**హైదరాబాద్ పెన్ పవర్:**దేశవ్యాప్తంగా చలామణిలో ఉన్న రూ.500 నోట్ల సరఫరాను నిలిపివేయనున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. రూ.500 నోట్లను ఆపే ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదని స్పష్టం చేసింది. ఏటీఎంలలో రూ.500 నోట్ల జారీ యథావిధిగా కొనసాగుతుందని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. ఈ విషయంపై ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మంగళవారం నాడు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రజల లావాదేవీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ)తో సంప్రదింపులు జరిపిన తర్వాతే ఏ నోట్లను ఎంత మేర ముద్రించాలనేది ప్రభుత్వం నిర్ణయిస్తుందని ఆయన వివరించారు. రూ.500 నోట్ల సరఫరాను నిలిపివేస్తున్నట్లుగా వాట్సాప్‌లో వస్తున్న సందేశాలు పూర్తిగా అవాస్తవమని తెలిపారు. అయితే, ప్రజలకు రూ.100, రూ.200 వంటి చిన్న డినామినేషన్ నోట్ల లభ్యతను పెంచేందుకు ఆర్బీఐ చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా, ఈ ఏడాది ఏప్రిల్ 28న ఆర్బీఐ ఒక సర్క్యులర్ జారీ చేసిందని గుర్తుచేశారు. దాని ప్రకారం, అన్ని బ్యాంకులు, వైట్ లేబుల్ ఏటీఎం ఆపరేటర్లు తమ ఏటీఎంలలో రూ.100, రూ.200 నోట్లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించినట్లు చెప్పారు. సెప్టెంబర్ 30 నాటికి దేశంలోని 75 శాతం ఏటీఎంలలో కనీసం ఒక క్యాసెట్ నుంచి రూ.100 లేదా రూ.200 నోట్లు వచ్చేలా చూడాలని, అలాగే వచ్చే ఏడాది మార్చి 31 నాటికి 90 శాతం ఏటీఎంలలో ఈ సౌకర్యం కల్పించాలని ఆర్బీఐ లక్ష్యంగా నిర్దేశించిందని పంకజ్ చౌదరి తన సమాధానంలో పేర్కొన్నారు.

కాగా, సెప్టెంబర్ 30 నుంచి ఏటీఎంలలో రూ.500 నోట్లు నిలిచిపోతాయని, ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను మార్చుకోవాలని సూచిస్తూ వాట్సాప్‌లో ఓ సందేశం విస్తృతంగా వ్యాపించింది. దీనిపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ యూనిట్ కూడా స్పందించింది. ఆ ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఆర్బీఐ అలాంటి ఆదేశాలు ఏవీ జారీ చేయలేదని తేల్చిచెప్పింది. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, అధికారిక ప్రకటనల ద్వారా మాత్రమే సమాచారాన్ని నిర్ధారించుకోవాలని ప్రజలకు సూచించింది.